

Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్   సంపుటి : 03   సంచిక : 133   ఎడిటర్ : జి.రాజేష్   శనివారం 8 ఆగష్టు 2026   పేజీలు : 6   వెల రూ. 4.00




## జాబ్ చార్ట్ అమలులో నిర్లక్ష్యానికి ఆస్కారం ఇవ్వకూడదు

-వృత్తిపట్ల నిబద్ధత ఉండాలి
-క్రమశిక్షణతో పనిచేయాలి
-నూతన ఆయుష్
- వైద్యులకు కమీషనర్ రోణంకి గోపాల్ కృష్ణ హితవు

2లో

## రూ. 61 కోట్లతో ప్రభుత్వాసుపత్రులకు

# వైద్య పరికరాల కొనుగోలు

- రోగ నిర్ధారణ సామర్థ్యం పెంపు,
- తల్లి, నవజాత శిశువుల ఆరోగ్య రక్షణ, ఎమెర్జెన్సీ సేవల పటిష్టత లక్ష్యం
- 20 కేటగిరీల్లో 582 పరికరాల కొనుగోలుకు ఆమోదం
- సమకూరనున్న 235 ఐసియూ వెంటిలేటర్లు, క్షయ వ్యాధి నిర్థారణకు 100 పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రాలు
- కొనుగోలుకు బియఫ్‌సి ఆమోదం




అమరావతి, **ఐఎన్‌బిటైమ్స్** ప్రభుతా సుపత్రుల్లో వైద్య సేవలను మెరుగుపర్చే ప్రక్రియలో భాగంగా వైద్యారోగ్య శాఖ రూ.61 కోట్ల వ్యయంతో వివిధ వైద్య పరికరాలను కొనుగోలు చేసేందుకు నిర్ణయించింది. వ్యాధి నిర్ధారణ సామర్ధ్యాన్ని పెంచేందుకు, తల్లి మరియు నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణకు, ఎమెర్జెన్సీ మరియు క్రిటికల్ కేర్ సేవలను మరింత పటిష్టం చేసేందుకు 20 రకాలకు చెందిన 582 వైద్య పరికరాలను గతంలో పిలిచిన టెండర్ల ద్వారా కొనుగోలు చేసేందుకు మంత్రిత్వ శాఖకు చెందిన బిడ్ ఫైనలైజేషన్ కమిటీ(బిఎఫ్‌సి) శుక్రవారంనాడు ఆమోదం తెలిపింది. బిఎఫ్‌సి ఆమోదం మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఈ) ఆసుపత్రుల్లో రూ.27 కోట్ల వ్యయంతో కీలకమైన 235 ఐసియూ వెంటిలేటర్లు

- మిగతా 2లో పేజిలో

## జీఐ ట్యాగ్‌తో కుప్పడం పట్టుకు మరింత విశిష్టత



- ఉచిత విద్యుత్తు, రూ.25 వేల ఆర్థిక సాయంతో ఊరట
- సీఎం చంద్రబాబుతో ముఖాముఖిలో చేనేత కుటుంబాలు
- పట్టు చీరల ప్రత్యేకత, సంప్రదాయ నేత వృత్తి నైపుణ్యం, మార్కెట్ పరిస్థితులపై వారితో చర్చించారు.

మిగతా 2లో



## చిన్నతరహా పరిశ్రమలకు పెద్దపీట

- చేతివృత్తులు, రైతులకు మార్కెట్ అవకాశాలు
- బ్రిక్స్ మంత్రుల సమావేశంలో నర్ణయం
- కేంద్రమంత్రి పీయూష్ గోయల్




## రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చడమే లక్ష్యం

- పికిల్‌బాల్ లీగ్ ప్రారంభోత్సవం
-ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

2లో

# చట్టం చేస్తున్నాం... బీసీలకు సంరక్షణ కల్పిస్తాం

- చేనేతలకు మేలు చేసేది... అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమే
- ఆర్థిక కష్టాలున్నా సంక్షేమం-అభివృద్ధిలో రాజీపడడం లేదు
- కుటుంబానికి ఇల్లు... రాష్ట్రానికి రాజధాని అవసరం
- మాది బ్రాండ్ ఇమేజ్... వాళ్లది బ్యాడ్ ఇమేజ్
- జన్-జీ అభివృద్ధి కోరుకుంటోంది... జనరేషన్ గొడ్డలి కుట్రలు పన్నుతోంది
- 12వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు మాది బ్రాండ్ ఇమేజ్... వాళ్లది బ్యాడ్ ఇమేజ్
- జన్-జీ అభివృద్ధి కోరుకుంటోంది... జనరేషన్ గొడ్డలి కుట్రలు పన్నుతోంది
- 12వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- చీరాలలో నేతన్న సేవలో పథకం ప్రారంభం
- కుటుంబానికి రూ.25 వేలు చొప్పున 71,536 కుటుంబాలకు రూ. 179 కోట్లు జమ చేసిన సీఎం



చీరాలఐఎన్‌బిటైమ్స్

బీసీల సంరక్షణను చేపట్టే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని, దీనికోసం త్వరలోనే చట్టం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. బీసీ సంరక్షణ చట్టం కోసం ముసాయిదా సిద్ధమైందని వెల్లడించారు. శుక్రవారం 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గంలోని కొత్తపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నేతన్న సేవలో సంక్షేమ పథకాన్ని సీఎం ప్రారంభించారు. రాష్ట్రంలోని అర్హులైన చేనేత కుటుంబాలకు రూ. 25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని సీఎం అందించారు. మొత్తంగా 71,536 చేనేత కుటుంబాలకు రూ.179 కోట్లను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం-అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడడం లేదని ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని అడ్డుకునేలా జరుగుతున్న కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తతో ఉండాలని సూచించారు.

## ఆగస్టు నెలలోనే వెలిగొండ ప్రాజెక్టుకు కృష్ణా జలాలు

- పూర్తి కావొచ్చిన టిబిఎం తొలగింపు పనులు
- రెండు విడతల్లో నిర్వాసితులకు 600 కోట్ల పరిహారం
- మిగిలిన పనులు పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి,ఐఎన్‌బిటైమ్స్

ఫ్లోరైడ్ బాధిత, వెనుకబడిన ప్రకాశం జిల్లాకు మూడు దశాబ్దాల కలగా ఉన్న వెలిగొండ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ ఆగస్టు కృష్ణాం లలోనే కృష్ణా జలాలు తీసుకెళ్ళేందుకు చర్యలు వేగవంతం చేసిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టును 2026 ఆగస్టు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యాన్ని 2024లోనే నిర్దేశించుకున్నామని, ఆ లక్ష్యానికి అనుగుణంగా గత రెండేళ్లలో దాదాపు రూ.3,000 కోట్లు వెచ్చించి రాత్రింబవళు పనులు చేపట్టామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులోని వివిధ పనులు 90 నుంచి 99 శాతం వరకు పూర్తయ్యాయని వెల్లడించారు.

మిగతా 2లో

# రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చడమే లక్ష్యం



విజయవాడ, ఆగస్టు 7 (ఆర్ఎన్ఏ)

ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా నిర్వహిస్తున్న అమరావతి పికిల్‌బాల్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజయవాడలోని నైట్రో పికిల్‌బాల్ కేఫే వేదికగా ఈ నెల 9వ తేదీ వరకు ఈ లీగ్ పోటీలు జరగనున్నాయి. రాష్ట్రంలో పికిల్‌బాల్ క్రీడ అభివృద్ధికి ఈ లీగ్ ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు, పికిల్‌బాల్ వంటి నూతన క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి మండిపల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎమ్మెల్యే గద్దె రామోహన్నాయుడు, శాప్ చైర్మన్ రవి నాయుడు, సినీహీరో సుశాంత్‌తదితరులు పాల్గొన్నారు.

## రూ. 61 కోట్లతో ప్రభుత్వాసుపత్రులకు వైద్య పరికరాల కొనుగోలు

**సమకూరనున్న పరికరాల వివరాలు**

సమకూరనున్నాయి. నవజాత శిశువుల ఆరోగ్య భద్రత కోసం డిఎంఈ ఆసుపత్రులకు రూ.11.50 కోట్ల వ్యయంతో 38 నియోనేటల్ వెంటిలేటర్లు లభించనున్నాయి. క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించే ప్రయత్నంలో భాగంగా క్షయ వ్యాధి పరీక్షల కోసం రూ. 22 కోట్ల వ్యయంతో ఏఐ ఆధారంగా పనిచేసే 100 పోర్టబుల్ హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే మెషీన్లను కొనుగోలు చేయనున్నారు. రూ. 70 లక్షల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరెటరీల కోసం 26 ఆటోమెటిక్ హెమటాలజీ ఎనలైజర్లు, క్రిటికల్ కేర్ బ్లాకుల కోసం రూ. 1కోటి వ్యయంతో వివిధ పరికరాలు, రూ. 30 లక్షల వ్యయంతో ఐ బ్యాంకుల కోసం వివిధ పరికరాలు, ఔషధ నాణ్యత పరీక్షల కోసం రూ. 70 లక్షల వ్యయంతో స్పెక్ట్రో మీటర్లు మరియు సెమీ మైక్రో ఎనలిటికల్ వెయింగ్ పరికరాలను కొనుగోలు చేసేందుకు బిఎఫ్‌సి ఆమోదించింది. వైద్యారోగ్య శాఖ కార్యదర్శి శ్రీ జి. వీరపాండియన్ అధ్యక్షతన పలువురు ఉన్నతాధికారులతో కూడిన బిఎఫ్‌సి ఈమేరకు వైద్య పరికరాల కొనుగోలును ఆమోదించింది

## జాబ్ చార్ట్ అమలులో నిర్లక్ష్యానికి ఆస్కారం ఇవ్వకూడదు

అమరావతి, నూతనంగా విధుల్లో చేరిన ఆయుష్ వైద్యులు ప్రజాసేవనే పరమావధిగా భావించి, వృత్తిపట్ల పూర్తి నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాల్ కృష్ణ సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవలందించడంతో పాటు ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. నేషనల్ ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన హోమియో, యునానీ వైద్యులకు విజయవాడ ఆటోనగర్‌లోని ఆయుష్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమం రెండో రోజు ఆయన మాట్లాడారు. నూతన వైద్యులకు విధులు, బాధ్యతలు, జాబ్ చార్ట్‌పై సమగ్ర అవగాహన కల్పించారు. ఆయుష్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లు (ఏహెచ్‌డబ్ల్యూసీ) నిర్వహణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ప్రజారోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయడం ప్రతి వైద్యుడి బాధ్యత అని చెప్పారు. జాబ్ చార్ట్‌లో నిర్దేశించిన విధులను తప్పనిసరిగా పాటిస్తూ, సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సూచించారు.

## చిన్నతరహా పరిశ్రమలకు పెద్దపీట

జైపూర్,ఆగస్ట్7 దేశంలోని చిన్న తరహా పరిశ్రమలు, చేతివృత్తుల కళాకారులు, రైతులు, మత్స్యకారుల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు పెంచేందుకు వీలుగా కేంద్రం సరికొత్త చర్యలు తీసుకుంది. ఇందుకోసం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను సవరించినట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. జైపూర్‌లో జరిగిన 'బ్రిక్స్' వాణిజ్య, పరిశ్రమల మంత్రుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ-కామర్స్ ద్వారా అంతర్జాతీయ లబ్ది: హ్యాండ్‌లూమ్స్, హస్తకళలు, టెక్స్‌టైల్స్, పాదరక్షలు, ఆహార ఉత్పత్తులను పెద్ద ఎత్తున ఈ-కామర్స్ వేదికల ద్వారా విదేశాలకు ఎగుమతి చేసేందుకు నిబంధనలను సరళీకృతం చేశారు. భారతదేశంలోని గ్రామీణ కళాకారులు, ఎంఎస్ఎంఈలు , రైతులకు ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లను అందుబాటులోకి తేవడమే లక్ష్యమని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బ్రిక్స్ దేశాల్లో పెట్టుబడులు, కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించడంపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. సభ్య దేశాల మధ్య వాణిజ్య పక్రియను మరింత డిజిటలైజ్ చేయడం, కాగిత రహిత పక్రియగా మార్చడం, ఓ÷ూఓఇలకు అవసరమైన ఆర్థిక సాయం వేగంగా అందించడంపై నిర్ణయాలు తీసుకున్నారు. కాగా, బ్రిక్స్ కూటమికి కామన్ కరెన్సీ ఏర్పాటు చేసే ఆలోచనకు భారతదేశం మద్దతు ఇవ్వడం లేదని ఈ సందర్భంగా పీయూష్ గోయల్ స్పష్టం
చేశారు. జాతీయ చేనేత దినోత్సవం (ఆగస్టు 7) సందర్భంగా తీసుకున్న ఈ నిర్ణయం ఖాదీ, కుటీర పరిశ్రమలు, తోలు రంగానికి చెందిన కళాకారులకు ఎంతో మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# జీఐ ట్యాగ్‌తో కుప్పడం పట్టుకు మరింత విశిష్టత

చీరాల, వన్ డిస్ట్రిక్ట్--వన్ ప్రొడక్ట్ ద్వారా కుప్పడం పట్టు చీరలకు మరింత విశిష్టమైన గుర్తింపు లభించిందని, జీఐ ట్యాగ్‌తో అమ్మకాలు 30 శాతం మేర పెరిగాయని చేనేత కుటుంబాలు సీఎం చంద్రబాబుతో అన్నారు. గత ఏడాది చీరాలలో తయారైన కుప్పడం పట్టు తోపాటు అత్యుత్తమ వృత్తి నైపుణ్యానికి కేంద్ర ప్రభుత్వ అవార్డు దక్కడం గర్వకారణమన్నారు. కొత్తపేట గ్రామంలోని ఓ చేనేత మగ్గం యూనిట్ ను ముఖ్యమంత్రి సందర్శించారు. చేనేత మగ్గం వద్దకు వచ్చిన ముఖ్యమంత్రికి చేనేత యూనిట్ యజమాని బండారు బాలసుబ్రహ్మణ్యం స్వాగతం పలికారు. అనంతరం చేనేత కార్మికులతో సీఎం మాట్లాడారు. కుప్పడం పట్టు చీరల ప్రత్యేకత, సంప్రదాయ నేత వృత్తి నైపుణ్యం, మార్కెట్ పరిస్థితులపై వారితో చర్చించారు. ప్రభుత్వ సాయం మాకు కొండంత అండ : చేనేత కార్మికులు

చేనేతల జీవనోపాధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై చేనేత వర్క్‌షాప్‌లోని కార్మికులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. వర్క్‌షాప్ ఏర్పాటుకు దారితీసిన ఆలోచన, యూనిట్ స్థాపన, ఎదురైన సవాళ్లు, వాటిని అధిగమించి తీర్చిదిద్దిన తీరు, యూనిట్ ను సమర్థంగా నడిపిస్తున్న అంశాన్ని వారు సీఎంకు వివరించారు. ముందుగా కంచి బోర్డర్ చీరల తయారీ దారు బత్తా ధనుంజయరావుతో ముఖ్యమంత్రి మాట్లాడారు. కుటుంబ పరిస్థితులు, చేనేత వృత్తి, ఉత్పత్తి వ్యయం, ఆదాయం, మార్కెటింగ్, విక్రయాల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఎంతో ఉపయోగపడు తోందని, రూ.25 వేల ఆర్థిక సాయం తమకు ప్రోత్సాహంగా ఉంటుందని వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి బండారు బాలసుబ్రహ్మణ్యంతో కలిసి వర్క్‌షాప్ లోని తొలి అంతస్తును పరిశీలించారు. భవనాన్ని విస్తరించి మరిన్ని మగ్గాలు ఏర్పాటు చేసి మరింత మంది చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలన్న ప్రణాళికలను ఆయన సీఎంకు వివరించారు. కోవిడ్ కారణంగా నిలిచిపోయిన విస్తరణ పనులను తిరిగి ప్రారంభించ నున్నట్లు తెలిపారు. అనంతరం వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న ఇతర చేనేత కార్మికులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు.



బొడ్డు అరుణ అనే మహిళ మగ్గం పై చీర నేస్తున్న తీరును సీఎం ఆసక్తిగా పరిశీలించారు. ప్రభుత్వం అందించిన రూ.25 వేల ఆర్థిక సాయం తమ బ్యాంకు ఖాతాల్లో జమ అయినట్లు మొబైల్ ఫోన్లలో వచ్చిన సంక్షిప్త సందేశాన్ని కార్మికులు ముఖ్యమంత్రికి చూపించారు. ప్రభుత్వ సహకారంతో తమ జీవనోపాధికి భరోసా లభించిందని చేనేతలు సంతోషం వ్యక్తం చేశారు.

# చట్టం చేస్తున్నాం...బీసీలకు సంరక్షణ కల్పిస్తాం

(మొదటి పేజి (తరువాయి)

ఇలాంటి వారి విషయంలో ప్రభుత్వం కఠినంగా ఉంటుందని ప్రజలు కూడా కుట్రలు పన్నే వారి నైజాన్ని గమనించాలని కోరారు. స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకునేలా ఆగస్ట్ 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇది మరపురాని రోజుగా ఉండాలనే నేతన్న సేవలో పథకాన్ని ప్రారంభించాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాదు చెప్పని వాటినీ అమలు చేస్తున్నామనడానికి నేతన్న సేవలో పథకమే నిదర్శనం. చేనేత కేవలం ఒక వృత్తే కాదు భారతీయ సంస్కృతికి ప్రతీక. దేశం గర్వించే కళ చేనేత. మన రాష్ట్రం అనేక చేనేత కళలకు నిలయం. అలాంటి వర్గానికి ఆసరాగా ఉంటు న్నాం. చీరాల, వెంకటగిరి, ధర్మవరం, ఉప్పాడ, మంగళగిరి, పొందూరు, పెడన, శ్రీకాళహస్తి, నరసాపురం ఇలా రాష్ట్రంలో అనేక చేనేత ఉత్పత్తులు విశిష్ట గుర్తింపు పొందాయి. 1.27 లక్షల మంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. నేతన్న సేవ పథకమే కాదు ఇప్పటికే నేతన్నలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం కలుగుతోంది. చేనేతలకు 50 ఏళ్లకే ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పెన్షన్ అందిస్తున్నాం. 85 వేల మంది చేనేతలకు ఫించన్‌గా రూ.4 వేల చొప్పున నెలకు రూ.35 కోట్లు ఇస్తున్నాం. రూ.420 కోట్లు ఏడాదికి ఖర్చు పెడుతున్నాం. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ ద్వారా రూ.79 కోట్లు ఇచ్చాం. స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద రూ.10 కోట్ల వ్యయంతో 10 చేనేత క్లస్టర్లకు ఆమోదం పొందాయి. హ్యాండ్లూమ్ మార్కెటింగ్ అసిస్టెన్స్ కార్యక్రమంతో నేత కార్మికులకు నేరుగా మార్కెట్ అవకాశాలు వచ్చాయి. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు ఏర్పాటు చేస్తున్నాం. అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం కూడా వస్తోంది. విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుందని సీఎం చంద్రబాబు అన్నారు.

**బీసీలకు అండగా...**

బీసీలకు కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తోంది. వారి సంక్షేమం కోసం పని చేయడంతోపాటు రక్షణ కల్పించేందుకు చట్టం చేస్తున్నాం. దీని కోసం ముసాయిదా ఇప్పటికే సిద్ధమైంది. ఇక బీసీల సంక్షేమంలో భాగంగా వివిధ వర్గాలను అన్ని రకాలుగా అభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. చేపల వేట నిషేధ సమయంలో 1.34 లక్షల మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున రెండేళ్లలో రూ.505 కోట్లు ఇచ్చాం. వడ్డెరలకు మైనింగ్ లీజులు, గీత కార్మికులకు ఎక్సైజ్ షాపులు కేటాయించాం. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు బీసీలకు 3 కిలో వాట్లకు అదనంగా రూ.20 వేలు సబ్సిడీ ఇస్తున్నాం. రాష్ట్రంలో అందరికీ రూ.2.5 లక్షల చొప్పున యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకువస్తున్నాం. అభివృద్ధితో పాటు సంక్షేమం, సుపరిపాలనను అందించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. పేదలు భోజనానికి ఇబ్బందులు పడకుండా రూ.5 అన్నా క్యాంటీన్లో భోజనం అందిస్తున్నాం. కొందరు వ్యక్తులు దీనికీ అడ్డం పడి అన్నా క్యాంటీన్లను ఎత్తేశారు. విద్య అందరికీ అందాలన్న లక్ష్యంతో తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ వారి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నాం. సంక్షేమంతో పాటు అభివృద్ధిపైనా శ్రద్ధ పెడుతున్నాం. గత పాలనలో రోడ్లన్నీ గుంతలే. మన



రాష్ట్రాన్ని చూసి ఎగతాళి చేశారు. ఇప్పుడు రోడ్లకు మరమ్మత్తులు చేశాం. పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిం చాం. రూ. 12 లక్షల కోట్ల మేర పెట్టుబడులు ఇప్పటికే గ్రౌండ్ అయ్యాయి. యువతకు ఉద్యోగాలు వచ్చేలా చేస్తున్నాం. అభివృద్ధి-ఉపాధి కల్పించేలా పారిశ్రామికాభివృద్ధి చేస్తున్నాం. రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు కూడా రాష్ట్రంలో నిర్మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం. గత పాలకుల నిర్వాకం వల్ల ఆర్థిక ఇబ్బందులున్నా గడచిన 2 ఏళ్లల్లో పేదలను ఆదుకునేందుకు రూ.1.50 లక్షల కోట్లు సంక్షేమం చేశాం. అభివృద్ధి కోసం 2 ఏళ్లల్లో రూ.1.34 లక్షల కోట్లు ఖర్చు చేశాం. రోడ్లు సహా ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

**కుటుంబానికి ఇల్లు... రాష్ట్రానికి రాజధాని:**

గత పాలనలో రాజధాని లేకుండా చేశారు. రాష్ట్రం పేరు చెబితే ఇతర ప్రాంతాల్లో చులకన అయ్యేలా చేశారు. అద్భుతమైన నగరం ఉండాలనే అమరావతిని నిర్మిస్తున్నాం. రాజధానిపై గత పాలకులు నాలుక మడతపెట్టారు. మూడు ముక్కలాట ఆడారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. దేశంలో ఏ రాష్ట్రమైనా తమ రాజధాని నగరాలను ఘనంగా చెప్పుకుంటున్నాయి. గత పాలనలో రాజధానే లేకుండా పోయింది.

# ఆగస్టు నెలలోనే వెలిగొండ ప్రాజెక్టుకు కృష్ణా జలాలు

ప్రాజెక్టు లో మిగిలిన పనుల పురోగతిపై అధికారులు, ఏజెన్సీలతో శుక్రవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించి, నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించినట్లు మంత్రి తెలిపారు.

**శరవేగంగా టన్నెల్ పనులు..**

కొల్లంవాగు నుంచి కృష్ణా జలాలు టన్నెల్‌కు చేరే అప్రోచ్ ఛానెల్ పనులు పూర్తయ్యాయని, హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించిన గేట్ల పనులు కూడా పూర్తి చేసినట్లు మంత్రి వెల్లడించారు. టన్నెల్--1, టన్నెల్--2 లకు సంబంధించిన 286 మీటర్ల సిసి లైనింగ్ పనులను ఈ నెల 18వ తేదీలోగా పూర్తి చేసేలా, ఐదు గ్యాంట్రీలతో ప్రత్యేక షెడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు. వెలిగొండ టన్నెల్‌లో ఉన్న 1,900 మెట్రిక్ టన్నుల బరువు, 175 మీటర్ల పొడవు కలిగిన టిబిఎం మిషన్‌లో ఇప్పటికే 70 శాతం వరకు తొలగింపు పనులు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. మిగిలిన 30 శాతం పనులను కూడా రాబోయే 7 నుంచి 10 రోజుల్లో పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఐతే 5 ఏళ్ళ గొడ్డలి పార్టీ పాలనలో టిబిఎం ను అంగుళం కూడా కదపలేదని, చుక్కనీరు కూడా బయటకు వెళ్ళే పరిస్థితి లేదని, అయినా కూడా జాతికి అంకితం పేరుతో ప్రజల్ని మోసం, దగా చేశారని దుయ్యబట్టారు.

**ఫీడర్ కెనాల్ పనుల్లో గణనీయమైన పురోగతి:**

100 క్యూసెక్కుల నీరు వస్తేనే బండ్ లు తెగిపోయే పరిస్థితి ఉన్న ఫీడర్ కెనాల్ ను బలోపేతం చేసేలా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.460 కోట్లు మంజూరు చేసి, ఈ ఏడాది జనవరిలో పనులకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే 5.3 కిలోమీటర్ల సీసీ వాల్ పనులు పూర్తయ్యాయని, మొత్తం 11 కిలోమీటర్ల లైనింగ్ పనులను 5 నెలల్లో పూర్తి చేసినట్లు చెప్పారు. ఫీడర్ కెనాల్‌కు సంబంధించిన ఈస్ట్రన్ మెయిన్ కెనాల్, సుంకేసుల, గొట్టిపడియ రెగ్యులేటర్ల పనులను ఈ నెల 15వ తేదీలోగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

ప్రాజెక్టు పూర్తి చేయడానికి అత్యంత కీలకమైన నిర్వాసితులకు 900 కోట్ల పరిహారం ఇవ్వవలసి ఉండగా, ఒక్క నయా పైసా కూడా ఇవ్వకుండా, గత ప్రభుత్వం వారిని అత్యంత చులకనగా చూసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వెలిగొండ నిర్వాసితులకు అండగా నిలబడి, ఇప్పటికే 2,560 నిర్వాసిత కుటుంబాలకు రూ.318 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. మిగిలిన 4,761 కుటుంబాలకు రూ.600 కోట్లను రెండు విడతల్లో అందించనున్నట్లు తెలిపారు. మొదటి విడతగా రూ.300 కోట్లు ఈ వారంలో, మరో రూ.300 కోట్లు రాబోయే మూడు నుంచి నాలుగు వారాల్లో అందించేలా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని మంత్రి పేర్కొన్నారు.

గత ఐదేళ్లలో నిలిచిపోయిన వెలిగొండ ప్రాజెక్టు పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వేగవంతం చేసిందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. నిధులు సమకూర్చడంతో పాటు నిర్వాసితులకు పరిహారం అందిస్తూ, టన్నెల్స్, ఫీడర్ కెనాల్, రెగ్యులేటర్ల పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తున్నామని చెప్పారు.

ఈ సమీక్షలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, సలహాదారులు ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, సిఈ రమేష్ బాబు, ఎస్ఈ అబూతలేం, ఈఈలు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన

- నాడు పబ్లిసిటీ పిచ్చితో పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై జగన్ తన బొమ్మలు వేసుకుని ప్రజాధనం దుర్వినియోగం చేశారు
- నేడు రాజముద్రతో రైతులకు పాసుపుస్తకాలు అందిస్తున్నాం
- ఈనెలాఖరులో వెలిగొండ ప్రారంభిస్తాం
- పొగాకు రైతులకు అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంది
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

- ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం పాలేటిపాడులో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి డిఎస్ బీవీ స్వామి

ప్రకాశం/ జరుగుమల్లి, ఆగస్టు 07 : రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా.శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి అన్నారు. శుక్రవారం జరుగుమల్లి మండలం పాలేటిపాడులో జేసీ కల్పనా కుమారితో కలిసి మంత్రి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ...గత ప్రభుత్వం పాసు పుస్తకాల మీద, ప్రభుత్వం ప్రజలకి ఇచ్చే ఇళ్ల స్థలాల హద్దు రాళ్ళ మీద కూడా వాళ్ల ఫోటోలు , పేర్లు వేసుకుని రూ. 600 కోట్ల ప్రజా ధనం వృథా చేసిందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ రాజ ముద్రతో నూతన పట్టా దారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గర్భ కంద్రిక, చుక్కల భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రైతు సంక్షేమమే ద్వేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నదాత సుఖీభవతో దేశంలో ఎక్కడా లేనివిధంగా పెట్టుబడి సాయం కోసం ఏడాదికి రూ. 20 వేలు ఇస్తున్నామన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సబ్సిడీకి వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రోన్లు అందిస్తున్నారు. కష్ట కాలంలో పొగాకు





రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. గతేడాది రూ. 300 కోట్లతో బర్లీ పొగాకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామన్నారు. వెలుగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసి జగన్ ప్రజలను మోసం చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చాక



యుద్ధ ప్రాతిపదికన వెలుగొండ పనులు పూర్తి చేశామన్నారు. ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. సూపర్ సిక్స్ హామీలు అన్నదాత సుఖీభవ,దీపం -2 పథకం, ఉచిత బస్సు,తల్లికి వందనం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పాలేటిపాడు గ్రామంలో రూ. 70 లక్షలతో సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు నిర్మించామన్నారు.

## రాహుల్ ప్రయాగ్‌రాజ్ సభకు అనుమతి




న్యూఢిల్లీ,ఆగస్ట్7(: ఆగస్టు 8న ప్రయాగ్‌రాజ్‌లో రాహుల్ గాంధీ తలపెట్టిన 'ఛాత్రోన్ కీ గూంజ్' (విద్యార్థుల గళం)సభకు యోగీ సర్కారు అనుమతిచ్చింది. పేపర్ లీకులు, నిరుద్యోగంపై విద్యార్థులతో రాహుల్ గాంధీ ఈసభలో ముఖాముఖి చర్చించనున్నారు. అయితే ముందుగా సభా వేదిక అయిన కేపీ గ్రౌండ్‌కు గతంలో ఇచ్చిన అనుమతిని రద్దు చేసి తీవ్ర ఉత్కంఠకు కారణమైన కాయస్థ పాఠశాల (కేపీ) ట్రస్ట్.. గురువారం అర్ధరాత్రి వెనక్కి తగ్గింది. కొన్ని షరతులతో సభ నిర్వహణకు మళ్లీ అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించింది. సదస్సుకు పర్మిషన్ రావడంతో కాంగ్రెస్ శ్రేణులు సభా ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8:30 గంటల వరకు కేపీ గ్రౌండ్‌లో వేలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువతతో నేరుగా సంభాషిస్తారు రాహుల్ గాంధీ.

## విశాఖపట్నంలో ఇవాళ భారీ ఉద్యోగ మేళా!

విశాఖపట్నం,ఆగస్ట్7 విశాఖపట్నం జిల్లా పరిపాలన యంత్రాంగం, జిల్లా ఉపాధి కార్యాలయం కలిసి నేడు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నాయి. నేషనల్ కెరీర్ సర్వీస్ సహకారంతో ఉదయం 10 గంటలకు ఇది ప్రారంభం అవుతుంది. కంచరపాలెం బాలికల ఐటీఐ క్యాంపస్‌లో ఉన్న.. జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం ప్రాంగణంలో ఇది జరుగుతుంది. దేశీయ, రాష్ట్రస్థాయి ప్రైవేట్ సంస్థల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులైన అభ్యర్థులను ఉద్యోగాల కోసం ఎంపిక చేస్తారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## నేడు పింఛనుదారుల మహాధర్నా




హైదరాబాద్,ఆగస్ట్7: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం నేడు ఆగస్టు 7న మహాధర్నాకు పిలుపునిచ్చారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, పీఆర్సీ అమలు, హెల్త్ స్కీమ్ మెరుగుదల వంటి ప్రధాన డిమాండ్లతో ఈ ఆందోళన చేపడుతున్నారు. వృద్ధాప్యంలో ఉన్న తమను ప్రభుత్వం విస్మరించడం సరికాదనీ, తక్షణమే జోక్యం చేసుకుని డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరుతున్నారు. రాజధాని హైదరాబాద్‌తో పాటుగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల దగ్గర ఈ నిరసన కార్యక్రమాలు జరగనున్నాయి. న్యాయమైన తమ హక్కుల కోసం చేస్తున్న ఈ పోరాటంలో ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే, రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని పింఛనుదారుల సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.

## ఉత్సాహంగా అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలు

### క్రీడాకారులను ఉత్సాహపరిచినకలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఆగస్ట్ 7 : ఎన్‌టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్‌ఏ) ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. శుక్రవారం నందిగామ జెడ్పీ హైస్కూల్‌లో ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశాల్లో బాలురు, బాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 815 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కలెక్టర్ లక్ష్మీశ క్రీడాకారులతో ముచ్చటించి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ప్రోత్స హించారు. పోటీల నిర్వహణ, క్రీడాకారులకు కల్పించిన సౌకర్యాలు, మైదాన ఏర్పాట్లను కూడా కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు. పోటీలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించడంతో పాటు క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి జిల్లా జట్టుకు ఎంపిక చేయడం పోటీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఏటా ఆగస్టు 29న నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో జులై 15 నుంచి ఆగస్టు 26 వరకు అమరావతి ఛాంపియన్‌షిప్--2026 పోటీలు జరుగుతున్నాయి. నియోజకవర్గం మొదలు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, బాస్కెట్‌బాల్, చెస్, హాకీ, కబడ్డీ, ఖోఖో, వెయిట్‌లిఫ్టింగ్, వాలీబాల్, యోగా తదితర 12 క్రీడాంశాల్లో పోటీలు జరుగుతున్నాయి. కార్యక్రమంలో డీఎస్‌డీవో కె.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్ట్ 10న దేశ వ్యాప్తంగా సిఐటియు ప్రజా సంఘాల పిలుపు సిఐటియు

ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల ఆగస్టు : కంచికచర్ల మండలం పంచాయతీ కార్మికులు సిఐటియు నాయకులు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు కంచికచర్ల మండల నాయకులు గోపినాయక్ మాట్లాడుతూ కార్మికులు కనీస వేతనం 26,000ఇవ్వా లని,నా లుగు లేబర్ కోడ్స్ రద్దు చేయా లని.కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికుల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి.పంటలకు ఉత్పత్తి ఖర్చుపై అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలి,కౌలు రైతులకు ఎలాంటి షరతులు లేకుండా గుర్తింపు కార్డులు బ్యాంకు రుణాలు ఇవ్వాలి.మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునర్దరించాలి రోజుకి 600 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలి, పట్టణాల్లో ఉపాధి హామీ పథకాన్ని కూడా ప్రారంభించాలి విద్యుత్ ఆర్టీసీ,మున్సిపాలిటీ,ప్రైవేటీకరణ విధానాలు ప్రభుత్వ ఆస్తు సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సుధాకర్,శ్రీనివాస్ రావు, మాణిక్యరావు,భాగ్యమ్మ, లక్మి,శ్రావణి,శ్రీదేవి,సంధ్య,మరియదాసు,విజయ్ కుమార్,మరియదాసు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బోడగుట్టను ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దుతాం:నాయిని



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ ఆగష్టు 0, 7లి

హనుమకొండ జిల్లా నగరంలోని బోడగుట్టను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. 47 వ డివిజన్లో అంతర్గత రహదారుల నిర్మాణ పనుల కొరకు కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు,విద్యుత్ వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం: ఎమ్మెల్యే నాగరాజు



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ ఆగష్టు 07లి

వర్ధన్నపేట నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యమని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం 1డివిజన్ లోని బాలాజీ నగర్, శ్రీనివాస్ కాలనీ, ఆనంద నగర్, పద్మావతి నగర్,దుర్గా కాలనీలో రూ. 2.65 కోట్లతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ మౌలిక వసతులు మెరుగుపరచి ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే తెలిపారు.గతంలో వర్షాల వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. 1డివిజన్లో పర్యటించిన అనంతరం మాట్లాడుతూ వరంగల్ నగరానికి సీఎం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. ఎన్నో రోజులుగా సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేస్తూ, సమస్యల పరిష్కారానికి చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

## నందిగామలో "మధ్యవర్తిత్వం దేశం కోసం 3.0" అవగాహన పాదయాత్ర కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం

### న్యాయమూర్తిపి. శ్రీనివాసరావు




ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఆగస్టు 7 :

నందిగామ మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో, నందిగామ 16వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు "మధ్యవర్తిత్వం - దేశం కోసం 3.0" కార్యక్రమంలో భాగంగా భారీ అవగాహన పాదయాత్ర నిర్వహించారు.నందిగామ కోర్టు కాంప్లెక్స్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ గాంధీ సెంటర్ వరకు సాగింది. న్యాయవాదులు, మీడియేటర్లు, న్యాయస్థాన సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మధ్యవర్తిత్వం యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పారు.

కేసుల సత్వర పరిష్కారానికి మధ్యవర్తిత్వం: జడ్జి షేక్ రియాజ్

ఈ ర్యాలీలో పాల్గొన్న గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ మాట్లాడుతూ, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం మధ్యవర్తిత్వ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "పెండింగ్ కేసుల్లో ఉన్న కక్షిదారులు తమ న్యాయవాదులను సంప్రదించి, కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవచ్చు. మధ్యవర్తిత్వ కేంద్రాలు కక్షిదారులకు సత్వరం న్యాయం అందించేందుకు పనిచేస్తాయి. కోర్టు ఖర్చులు, సమయం ఆదా అవుతుంది" అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చెరుకుమల్లి రామారావు, మీడియేటర్లు షేక్ ఆజాద్, అద్దంకి మణిబాబు, కోయ దివ్య, గుంజి శ్రీనివాసరావు, నెలకుదుటి లక్ష్మీనారాయణ రావు తో పాటు సీనియర్ న్యాయవాదులు షేక్ దాదా హుస్సేన్, బి. ఫణి కుమార్, కే. మౌలేశ్వరరావు, బి. సురేష్, ఎం. స్టాలిన్, వై. వెంకటేశ్వరరావు, టి. కాంతారావు, వై. రామారావు, ప్రదీప్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.చివరగా మధ్యవర్తిత్వం ద్వారా సామాజిక సామరస్యాన్ని పెంపొందించాలని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.



# 'కొరియన్ కనకరాజు'కు అదిరిపోయే ఆరంభం

వరుణ్ తేజ్ హీరోగా నటించిన హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద శు భారంభం చేసింది. వినూత్నమైన ప్రచారంతో విడుదలకు ముందే మంచి హైప్ సంపాదించుకున్న ఈ చిత్రం, ఇప్పుడు బలమైన అడ్వాన్స్ బుకింగ్స్, ప్రీమియర్ షోల నుంచి వచ్చిన మంచి టాక్‌తో మంచి వసూళ్ల దిశగా దూసుకెళతోంది. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ కెరీర్‌కు ఈ సినిమా విజయం అత్యంత కీలకంగా మారింది. సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న ఆసక్తికి అడ్వాన్స్ బుకింగ్స్ అద్దం పట్టాయి. ముఖ్యంగా చివరి 24 గంటల్లో టికెట్ల అమ్మకాలు భారీగా పెరిగాయి. ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో మాత్రమే సుమారు 33 వేలకు పైగా టికెట్లు అమ్ముడవడం విశేషం.. ముఖ్యంగా వరుణ్ తేజ్ కామెడీ టైమింగ్, ఆయన నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. సినిమాలోని కొన్ని కామెడీ సన్నివేశాలు థియేటర్లలో కడుపుబ్బా నవ్విస్తున్నాయని, హారర్‌తో కూడిన వినోదం బాగా వర్కౌట్ అయిందని పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ వస్తోంది. ప్రమోషన్ల సమయంలో వరుణ్ తేజ్ వ్యక్తం చేసిన ధీమాకు ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పెద్ద సినిమాల నుంచి గట్టి పోటీ లేకపోవడం కూడా 'కొరియన్ కనకరాజు'కు కలిసొచ్చే అంశంగా ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# విడుదలైన 'ది ప్యారడైజ్' టీజర్



టాలీవుడ్ హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' సినిమా నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీజర్ విడుదలైంది. షూటింగ్ చివరి దశకు చేరుకున్న వేళ వచ్చిన ఈ టీజర్ సోషల్ మీడియాలో మంచి స్పందన అందుకుంటోంది. టీజర్‌లో నాని ఇప్పటివరకు కనిపించని మాస్ లుక్‌లో కనిపించారు. యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను మరింత పెంచేలా ఉన్నాయి. చేతి నిండా బ్లేడ్లు పట్టుకుని కనిపించే సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'దిష్టంతా పోవాలే' అంటూ నాని చెప్పిన డైలాగ్ అభిమానులను బాగా ఆకట్టుకుంటోంది. టీజర్‌కు అనిరుధ్ అందించిన నేపథ్య సంగీతం మరో హైలెట్‌గా నిలిచింది. ప్రతి యాక్షన్ సీన్‌కు తగ్గట్టుగా వచ్చిన బీజీఎం టీజర్‌కు మరింత బలం తీసుకొచ్చింది. విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ సినిమాలో నాని సరసన కాయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్నారు. టీజర్‌కు వస్తున్న స్పందనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# 'వారణాసి' వీడియో లీక్..



దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న వారణాసి సినిమాకు లీకులు బెడద ఎక్కువగానే ఉంటున్నది. ఈ సినిమా కోసం భారీ సెట్స్ వేసి.. పకడ్బందీగా సన్నివేశాలు చిత్రీకరిస్తున్నప్పటికీ.. ఈ సినిమా కోసం షూట్ చేస్తున్న కీలక సన్నివేశాలను కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టు చేసి లీక్ చేస్తున్నారు. ఈ లీకుల బెడదతో చిత్ర యూనిట్ ఆందోళనకు గురి అవుతున్నట్టు సమాచారం. గతంలో కూడా ఈ సినిమాకు సంబంధించిన కొన్ని ఫోటోలు, వీడియోలు మీడియాలో లీక్ అయ్యాయి. అయితే తాజాగా 20 సెకన్ల నిడివి ఉన్న ఓ సన్నివేశాన్ని కొందరు లీక్ చేయడంతో ఆ విషయం సోషల్ మీడియాలో ట్రెండింగ్గా మారింది. దర్శకుడు రాజమౌళి తన సినిమా షూటింగ్ స్పాట్‌ను అన్ని రకాలుగా దిగ్బంధం చేస్తారు. లోపలి విషయాలు బయటకు పొక్కకుండా సాంకేతికంగా చాలా జాగ్రత్తలు తీసుకొంటారు. సినిమా కోసం పనిచేసే ప్రతీ ఒక్కరి నుంచి లీక్‌లు చేయకుండా అగ్రిమెంట్స్ రాయించుకొంటారు. ఎదైనా విషయాన్ని బయటకు లీక్ చేస్తే చట్టపరమైన చర్యలకు వెనుకాడమనే పాయింట్‌తో కూడిన అగ్రిమెంట్‌పై సంతకాలు కూడా చేయించుకొంటారు. అయినా ఆయన షూటింగ్‌లకు సంబంధించిన లీకుల బెడద తప్పకపోవడం ఆందోళనకరంగా మారింది. వారణాసి సినిమా షూటింగును ఒడిశాలోని ఓ మారుమూల ప్రాంతంలో చిత్రీకరించారు. అయితే కెమెరాకు అందని దూరంలో ఉన్న సన్నివేశాలను షూట్ చేసి వాటిని కొందరు లీక్ చేశారు. ఇక ఈ సినిమా గ్లింప్స్ రిలీజ్ సమయంలో రామోజీ ఫిలిం సిటీలో పకడ్బందీగా ఏర్పాటు చేసిన వేదిక నుంచి దొంగచాటుగా షూట్ చేసి లీక్ చేశారు. గ్లింప్స్‌ను అధికారికంగా రిలీజ్ చేయడానికి ముందే అది సోషల్ మీడియాలో విడుదల కావడం షాకిచ్చింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన 20 సెకన్ల వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నదనే సమాచారం మరోసారి భారీ షాక్‌కు గురి చేసింది. కొందరు ఈ క్లిప్పింగ్ గురించి సోషల్ మీడియాలో మాట్లాడుతూ.. రక్తంతో రాసిన కథ. దానిని సిరాతో ముందుకు తీసుకెళ్లలేం. ముందుకు వెళ్లాలంటే రక్తమే అడుగుతుంది అనే డైలాగ్స్ ఉన్నట్టు నెటిజన్లు షేర్ చేసుకొంటున్నారు.

# బిగ్ బాస్'లోకి సాధనా నాయుడు!?



బిగ్గెస్ట్ రియాలిటీ షోగా పాపులర్ అయిన 'బిగ్ బాస్' ఇప్పుడు పదో వసంతంలోకి అడుగుపెడుతోంది. ఇప్పటికే తొమ్మిది సీజన్లను అత్యంత విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ రియాలిటీ షో, ఇప్పుడు 'బిగ్ బాస్ 10: దశావతారం' అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు ముస్తాబవుతోంది.ప్రతి సీజన్‌లో సినిమా ప్రమోషన్స్, టాలీవుడ్ తారల సందడితో కోలాహలంగా మారే బిగ్ బాస్ వేదిక, ఈసారి పదింతల వినోదాన్ని పంచేందుకు సిద్ధమైంది. బిగ్ బాస్ 10కు సంబంధించి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఎన్నో ఊహాగానాలు బయటకొస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ సారి బిగ్ బాస్ హౌస్ లోకి ఓ హాట్ లేడీ ఎంట్రీ ఇస్తున్నట్లు తెలుస్తోంది.ఆమె పేరు సాధనా నాయుడు. సోషల్ మీడియాలో తన ప్రత్యేకమైన కంటెంట్‌తో గుర్తింపు తెచ్చుకున్న ఇన్‌ఫ్లూయెన్సర్లలో ఈమె ఒకరు. ఫ్యాషన్, బ్యూటీ, లైఫ్‌స్టైల్, ట్రావెల్‌తో పాటు రోజువారీ జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన వీడియోలు, ఫోటోలు పంచుకుంటూ ఆమె సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకున్న ఈ పిల్ల ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి వేదికల్లో సందడి చేస్తుంటుంది.సోషల్ మీడియాలో ట్రెండ్స్‌కు అనుగుణంగా కొత్త తరహా కంటెంట్‌ను అందించడం ఆమె ప్రత్యేకత.అలాగే తన స్టైలిష్ ప్రెజెంటేషన్, ఆకట్టుకునే ఫోటోషూట్లు, ట్రెండింగ్ రీల్స్‌తో నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తుంటారు సాధనా నాయుడు. డిజిటల్ క్రియేటర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీకి బిగ్ బాస్ ఆఫర్ వచ్చిందని, అందుకు ఆమె అంగీకారం కూడా ఇచ్చిందని టాక్.

ఈ పేరు బయటకు రావడంతో ఆమె ఇన్‌స్టాగ్రామ్ పేజీ కోసం వెతికే జనం అమాంతం పెరిగిపోయారు. ఆ పేజీలో సాధనా నాయుడు ఫొటోస్ చూసి.

. సోషల్ మీడియాలోనే ఈ రేంజ్ మసాలా దట్టిస్తోందంటే ఇక బిగ్ బాస్ హౌస్ లో రచ్చే ఉంటుందేమో అని అంతా అంచనా వేస్తున్నారు.

# ఓటీటీ లోకి జన నాయగన్




తమిళనాడు ముఖ్యమంత్రి, కోలీవుడ్ సూపర్ స్టార్ దళపతి విజయ్ నటించిన ఆఖరి చిత్రం 'జన నాయగన్' (తెలుగులో 'జన నాయకుడు'). రాజకీయాల్లోకి పూర్తిస్థాయిలో అడుగుపెట్టడానికి ముందు విజయ్ నటించిన సినిమా కావడంతో, మొదటి నుంచి ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. వాస్తవానికి ఈ ఏడాది సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ వివాదాలు, తదితర కారణాల వల్ల పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు అన్ని అడ్డంకులను దాటుకుని జూలై 23న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలో విడుదలైంది. మొదటి షో నుంచే మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకున్నప్పటికీ, విజయ్ క్రేజ్ కారణంగా ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద చెప్పుకోదగిన కలెక్షన్స్ రాబట్టింది. ఇప్పుడీ సినిమా ఓటీటీ ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయింది. 'జన నాయగన్' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'జీ5' ఫ్యాన్సీ రేటుకు దక్కించుకుంది. లేటెస్ట్ రిపోర్ట్స్ మేరకు, ఈ సినిమా ఆగస్టు 21వ తేదీ నుంచి జీ5 లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. ఒరిజినల్ తమిళ వెర్షన్‌తో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి ఈ చిత్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. త్వరలోనే దీనిపై ఓటీటీ సంస్థ నుంచి అధికారిక ప్రకటన రానుంది. మాస్ చిత్రాల దర్శకుడు హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ డ్రామాను కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ దాదాపు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, మమితా బైజు ఒక ముఖ్యమైన పాత్రలో ఆకట్టుకుంది.